# భూమిసర్వే శిక్షణ - 1



1. ప్రతి రెవిన్యూ గ్రామానికి ఒక గ్రామపటం ఉంటుంది. మీది శివారు గ్రామమైతే అది ఏ రెవిన్యూ గ్రామానికి చెందిన శివారు గ్రామమో తెలుసుకోవాలి.




2. గ్రామ పటాన్ని యం.ఆర్.ఒ. ఆఫీసులో, అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే & లాండ్ రికార్డ్స్ జిల్లా కలెక్టర్ ఆఫీసులోకాని కమిషనర్, సర్వే & లాండ్ రికార్డ్స్, హైద్రాబాద్ ఆఫీసులోగాని కొనుక్కోవచ్చు.

3. రెవిన్యూపటం భూములను సర్వేనెంబర్లలో చూపిస్తుంది.

4. తెలంగాణా ప్రాంతంలో తరి, ఖుష్కికి వేర్వేరు పటాలున్నాయి.

5. ఆంధ్రప్రాంతంపటంలో మొదటి సర్వేనెంబరు వాయవ్య దిశలో (పడమర-ఉత్తరానికి మధ్యమూల) ఉంటుంది. తెలంగాణాప్రాంత పటంలో మొదటిసర్వే నెంబరు గ్రామకంఠానికి ఉత్తరంనుండి మొదలవుతుంది.

6. గ్రామంలో కొండ, చెరువు, కాలువ, బావి, గ్రామకంఠం, రోడ్లు, కాలిబాట, స్మశానం వగైరా ఈ పటంలో గుర్తులలో కనిపిస్తాయి. తెలంగాణా, ఆంధ్రప్రాంతం పటాలలోని గుర్తుల్లో కొద్దితేడా వుంది. తెలంగాణాపటంలో తెలుగు అంకెలుంటాయి.

7. గ్రామపటాన్ని ఉత్తర - దక్షిణంగా పరచి - ఈ గుర్తులు, సర్వేనెంబర్లు గమనించాలి.

8. సర్వేనెంబరుకుచెందిన భూమి ఆకారాన్నిబట్టి స్కేలుప్రకారం విస్తీర్ణాన్ని లెక్కగట్టవచ్చు.




9. గ్రామంలో సర్వేరాళ్ళమీద గుర్తులు ఆయా వివరాలు సూచిస్తాయి.




10. ఒక సర్వేనెంబరు కాలక్రమేణ సబ్‌డివిజన్లుగా విడదీస్తారు. ఫీల్డు మెజర్‌మెంట్ బుక్‌లో (తెలంగాణాలో దీన్ని 'టీపన్' అంటారు) ప్రతి సర్వేనెంబరు ఒక పేజీగా ఉంటుంది. దాంట్లో సబ్ డివిజన్‌లను విస్తీర్ణంతో 1/1, 1/2, 1/3 వగైరా చూపిస్తారు. సబ్‌డివిజన్లలను ఖచ్చితంగా గుర్తించటానికి 'టీపన్' (ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్) అవసరం.

11. ముందుగా గ్రామ సరిహద్దులలోగల సర్వే రాళ్ళను గుర్తించాలి.

12. ఒకటవ సర్వేనెంబరునుండి చివర సర్వేనెంబరు వరకు తిరిగి మధ్యమధ్యలో తగిలే సర్వే రాళ్ళను - పటంలో గుర్తించిన కొండ, చెరువు, గ్రామకంఠం వగైరాలను గుర్తించాలి.

13. ఆయా భూములకు స్థలాలకు గ్రామస్థులు స్థానికంగా పిలుచుకొనే పేర్లుంటాయి. వాటిని రాసుకొని అవి ఏ సర్వేనెంబర్లలో ఉన్నాయో గుర్తించాలి.

14. ఒక సర్వేనెంబర్‌లో సాగుచేస్తున్నవారి జాబితా తయారుచేసి, వారి పొలాలు ఉన్న క్రమంలో రాసుకోవాలి. వారి దగ్గరున్న రశీదులు, పట్టాదారు పాసుబుక్కులు, ఎస్టైన్‌మెంట్ పట్టాలమీద ఉన్న ఆర్.సి.నెంబరు, సర్వేనెంబరు, సబ్‌డివిజన్ విస్తీర్ణం రాసుకోవాలి. సాగుచేస్తున్న ఆసామి దగ్గర ఏ కాగితం లేకపోతే భూమివుండి పట్టాలేని వారిగా (శివాయి జమా) రాసుకోవచ్చు.

15. గ్రామస్థులలో ఎవరైనా పట్టావుండి భూమిలేనివారున్నారేమో వాకబుచేసి వారి పట్టాలలోగల సర్వేనెంబరు ఎక్కడుందో, ఎవరి అనుభవంకిందన్నా ఉందేమో గుర్తించి రాసుకోవాలి. ఇలా అనుభవదారుల జాబితా తయారౌతుంది.

16. ఇలా గ్రామం అంతా అన్ని సర్వేనెంబర్లలో వివరాలు సేకరించి - వీటిని అడంగల్/ పహణిలోని వివరాలతో పోల్చిచూసుకోవాలి.

17. భూమి సమస్యలుగలవారి జాబితా గ్రామసభలే తయారుచేయాలి.

18. తేడాలను సరిచేయవలసిందిగా మండల రెవిన్యూ అధికారులను కోరాలి.

ప్రచురణ: శక్తి, 305, మొదటి బ్లాక్, జనప్రియ అపార్ట్స్ గాంధీనగర్, హైదరాబాద్ - 80. ఫోన్:040-55614787

## ఆంధ్రాపటంలో ఉండే గుర్తులు

| | |
|---|---|
| గ్రామకంఠం |  |
| తారురోడ్డు |  |
| బండిదారి/మెటల్‌రోడ్డు |  |
| కాలిబాట |  |
| కాలువ |  |
| వాగులు |  |
| చెరువులు/కుంటలు |  |
| గుట్టలు/కొండలు |  |
| బావి |  |
| స్మశానం |  |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఇంగ్లీష్ అంకెలు ☞ | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 0 |
| తెలుగు అంకెలు ☞ | ౧ | ౨ | ౩ | ౪ | ౫ | ౬ | ౭ | ౮ | ౯ | ౦ |

## తెలంగాణాపటంలో ఉండే గుర్తులు, వాడే పదాలు




1. మౌజే - రెవిన్యూ గ్రామం
2. మజారా - శివారు గ్రామం
3. ఖుష్కి - మెట్టభూమి
4. తరి - పల్లపుభూమి
5. ఫోట్‌నెంబర్ - సబ్‌డివిజన్ నెంబర్
6. పడావా - వ్యవసాయానికి పనికిరాని భూమి
7. లావుని భూమి - 'డి' పట్టా భూమి
8. పూట్‌ఖరాబ్ - సాగుకు పనికిరానిది
9. శంఖు - క్రాసుస్టాపు
10. ఖుల్ - మొత్తం
11. కాస్తు - వ్యవసాయం
12. చాల్తానెంబర్ - వరుసనెంబర్
13. నక్షా - గ్రామపటం
14. తీఫన్ - ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్ (ఎఫ్.ఎం.బి)
15. సెషణంఖడి - మూడుగ్రామాల సరిహద్దు రాయి
16. చరాయి/గైరాన్ - బంజరు
17. మహాసూర - రిజర్వ్‌ఫారెస్ట్ సరిహద్దు రాయి
18. పనాది - గ్రామానికి గ్రామానికి మధ్యగల సరిహద్దు ఖాళీస్థలం